మాజీమంత్రి హరీశ్‌రావుకు ప్రసాదం అందజేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, నేత చెప్యాల రాజేశ్వర్‌రావు

మాజీ మంత్రికి శుభాకాంక్షల వెల్లువ

గజ్వేల్, జనవరి 1: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నేతలు కలిశారు. మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి తిరుపతి ప్రసాదం అందజేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెప్యాల రాజేశ్వర్‌రావు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అక్కన్నపేట: మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న మండల మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, నాయకులు

మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీలకు..

హుస్నాబాద్, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌కు నియోజకవర్గంలోని పలు మండలాల బీఆర్ఎస్ నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని హన్మకొండలోని ఆయన నివాసానికి వెళ్లిన హుస్నాబాద్, అక్కన్నపేట, చిగురుమామిడి, కోహెడ, ఎల్కతుర్తి మండలాల నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికీ ధన్యవాదాలు చెప్పడంతో పాటు నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, ఇతర సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం పలువురు నాయకులు మాజీ ఎంపీ, మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతరావును కూడా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో హుస్నాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ రజనీతిరపతిరెడ్డి, చిగురుమామిడి, అక్కన్నపేట మండలాల మాజీ ఎంపీపీలు కొత్త వినీతశ్రీనివాస్‌రెడ్డి, మాలోతు లక్ష్మీబీలూనాయక్, మాజీ జడ్పీటీసీ భూక్య మంగశ్రీనివాస్, నాయకులు లింగాల సాయన్న, మ్యాక నారాయణ, గవ్వ వంశీధర్‌రెడ్డి, పెసరు సాంబరాజు, సూరంపల్లి పరశురామ్, మామిడి అంజయ్య, రమణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బొల్లి శ్రీనివాస్, చిట్యాల సంపత్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న హుస్నాబాద్ నాయకులు

మాజీ ఎంపీ కెప్టెన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అక్కన్నపేట మండల నాయకులు

ప్రజల సహకారంతోనే హుస్నాబాద్ అభివృద్ధి

మున్సిపల్‌కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న చైర్‌పర్సన్ రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, జనవరి 1 : పట్టణ ప్రజల సహకారంతోనే హుస్నాబాద్ అభివృద్ధి సాధ్యమైందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న అన్నారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పందిల్ల శంకర్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఎంఈవో మనీల, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజు, చిత్తారి పద్మ, స్ఫూర్తి సంస్థ సభ్యులు గడిపె మల్లేశ్, మల్కిరెడ్డి మోహన్‌రెడ్డి, మేకల వీరన్న యాదవ్, చిట్టిగోపాల్‌రెడ్డి, వీర సోమయ్య తదితరులు ఉన్నారు.

ధూళిమిట్టలో కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి, నేతలు

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 1: మద్దూరు, ధూళిమిట్ట మండలాల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు. శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

చుంచనకోటలో యువకుల వీరంగం

చేర్యాల, జనవరి 1 : నూతన సందర్భంగా మద్యం తాగి మండలంలోని చుంచనకోటలో పలువురు యువకులు వీరంగం సృష్టించారు. తమకు మందు కావాలని, సిగరేట్లు కావాలంటూ గ్రామంలోని పలు దుకణాల నిర్వాహకులపై దాడులు చేసేందుకు యత్నించారని, నిత్యం గ్రామంలో కొందరు యువకులు బైక్‌లను స్పీడ్‌గా డ్రైవ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 31 పేరిట పలువురు మద్యం తదితర వాటిని సేవించి షాపులను మూసివేయాలని, ఓపెన్ చేయాలని నిర్వాహకులను బెదిరించడం, షెటర్లను కాళ్లతో తన్నడం తదితర వెకిలి పనులు చేసినట్లు తెలిపారు. పలువురు షాపుల నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై నరేశ్ గ్రామానికి వెళ్లడంతో మద్యం తాగి యువకులు పారిపోయారని తెలిసింది. కాగా, 8 మందితో కూడిన గ్రూపు వీరంగం సృష్టించగా, అందులో ఇటీవల గంజాయి విక్రయం, సేవించడం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక్కరిద్దరు ఉన్నట్లు సమాచారం.

సమ్మె ప్రాంగణంలో సమగ్ర శిక్షా ఉద్యోగికి గుండె పోటు

సిద్దిపేట కలెక్టరేట్, జనవరి 1 : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి వెంటనే పేస్కేల్ అమలు చేయాలని జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 23 రోజులుగా కలెకరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ కేజీబీవీ ఉద్యోగికి ఉన్నట్టుండి ఛాతిలో నొప్పి, శ్వాస ఆడకపోవడంతో వెంటనే అక్కడ ఉన్న తోటి ఉద్యోగులు దవాఖానకు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఇప్పటికే సమ్మె చేస్తున్న కాలంలో ముగ్గురు ఉద్యోగులు మరణించారన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదని ఉద్యోగులు తీవ్ర ఆవేదన,మానసిక క్షభకు గురవుతున్నారన్నారు. సర్వశిక్ష అభియాన్ సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, కర్ణాకర్, నవీన్ కుమార్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

దవాఖానలో చికిత్స పొందుతున్న ఉద్యోగి అనిత

మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా

పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, జనవరి 1 : జిల్లాను గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పోలీస్ కమిషనర్ తెలిపారు. డిసెంబరు 31 రాత్రి కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, వాహనదారుల రక్షణ గురించి పోలీస్ అధికారులు, సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 89 కేసులు చేశామన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాత్రి ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించిన అధికారులు, సిబ్బంది ప్రమాదాలు జరగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. ప్రజలు పోలీసుల, సలహాలు సూచనలు పాటించి ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా వారి గమ్మస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీలు మధు, పురుషోత్తంరెడ్డి, సతీశ్ సుమన్, సీఐలు, ఎస్సైలు, పోలీస్ అధికారులు, విధి నిర్వహణలో పాల్గొన్నారు.

విధి నిర్వహణలో పాల్గొన్న పోలీస్ అధికారులు

'మల్లన్న' క్షేత్రంలో భక్తుల రద్దీ

గంగరేగు చెట్టు ఆవరణలో భక్తుల సందడి

చేర్యాల, జనవరి 1 : పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం బుధవారం భక్తులతో నిండిపోయింది. స్వామి వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 20 వేల మందికి పైగా భక్తులు కొమురవెల్లికి తరలివచ్చినట్లు ఆలయవర్గాలు తెలిపాయి. కొత్త సంవత్సరం మొదటి రోజు కావడంతో సైతం చేర్యాల, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, జనగామ, బచ్చన్నపేట, కరీంనగర్ తదితరల ప్రాంతాల నుంచి భక్తులు వచ్చారు. కాగా ప్రతి ఏటా మొక్కులు చెల్లించుకునే భక్తులు భక్తులు వేకువజామునూనే మల్లన్న క్షేత్రానికి చేరుకున్నారు. అనంతరం ఆలయ నిర్వహణలో ఉన్న గదులతో పాటు ప్రైవేటుగా ఉన్న గదులు రెంట్‌కు తీసుకుని బస చేశారు. భక్తులు కోనేటిలో పవిత్ర స్నానం అచరించి, నేరుగా స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉండి స్వామి వారిని దర్శించుకుని కోరికలు తీర్చాలని వేడుకున్నారు. కొంత మంది భక్తులు అర్చన, ప్రత్యేక పూజలు, కేశఖండన, నజరు, మహా మండప, చిలుక పట్నం, బోనం, టెంకాయలు, హుండీలో కానుకలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. మరి కొందరు భక్తులు తమ మొక్కులు తీర్చాలని గంగరేగు చెట్టు వద్ద ముడుపులు, సంతానం కలగాలని మరికొందరు ఒల్లు బండ పూజలు, రాతిగీరల వద్ద మొక్కులు, కోడెను కట్టివేసి స్వామి వారిని వేడుకున్నారు. ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు సేవలు అందించారు.

బాధిత కుటుంబానికి చేయూత

ఆర్థిక సాయంతో పాటు బియ్యం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, జనవరి 1 : మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌కు చెందిన పిట్ల మణేమ్మ ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన విషయం విదితమే. బుధవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట అంజిరెడ్డి మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయంతో పాటు బియ్యం అందజేశారు. నాయకులు దార మల్లయ్య, ధర్మారం బాబు, స్వామి, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగువల్లులు

కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ వాకిళ్లలో వేసిన ముగ్గు

హుస్నాబాద్‌లో కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ ముగ్గులు వేస్తున్నమహిళలు

హుస్నాబాద్‌టౌన్, జనవరి 1 : కొత్త ఏడాది రాగానే నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకుగాను వాకిళ్లు ముస్తాబై.. రంగు రంగుల ముగ్గులతో స్వాగతం పలికాయి. పట్టణంలోని పలువార్డుల్లో మహిళలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బుధవారం తెల్లవారు జాము నుంచే ముగ్గులు వేస్తూ కనిపించారు. 2025కు స్వాగతం చెబుతూ మహిళలు వేసిన రంగుల ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.

పాలాల్లో వేలాడుతున్న విద్యుతు వైర్లు

- చెట్టుకు కట్టిన కరెంట్ సఫోట్ వైరు
- భయం..భయంగా ఉంటున్న రైతులు
- పట్టించుకోని అధికారులు

రాయపోల్ మండల కేంద్రంలో చెట్టుకు విద్యుత్ పోల్ వైర్‌ను చెట్టుకు కట్టిన దృశ్యం

రాయపోల్, జనవరి 1 : విద్యుతు అధికారుల నిర్లక్ష్యం వల్ల తరుచూ ప్రమదాలు జరుగుతున్నా పట్టించుకునే వారు కురువైపోయారు. ప్రమాదాలు జరుగ ముందే వాటిని సరిచేయాల్సిన సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. రాయపోల్ మండల కేంద్రంలోని గజ్వేల్ రహదారి ప్రక్కనే వ్యవసాయ పొలం వద్ద 11 కేవీ విద్యుత్ స్తంభానికి సఫోట్ వైరును ఏకంగా పక్కనే ఉన్న చిన్న చెట్టుకు కట్టివేసి విద్యుత్ అధికారులు చేతులు దులుపుకొన్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే మరమ్మతులు చేసి ప్రమాదలు జరకముందే సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపై గుంతలు.. అదమరిస్తే అంతే

రాయపోల్‌లో జెండా వద్ద సీసీ రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంత

రాయపోల్, జనవరి 1 : మండల కేంద్రంలోని బురుజు (జెండా వద్ద) నడి రోడ్డుపై గుంత ఏర్పాడి సంవత్సరాలు గడుస్తున్న దానిని పరిష్కరించేవారు లేకపోవడంతో స్థానికులతో పాటు నిత్యం బ్యాంక్ పనుల కోసం వచ్చే వారు కూడా ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో అసలే ఇరుకైన రహదారి ఆపై ఉన్న కొద్దిపాటి రోడ్డుపై పలు చోట్ల గుంతలుగా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు అందోళనకు గురువుతున్నారు. మురుగు కాల్వాలపై గుంతలు ఉండడంతో ఎవరూ కుడా అటువైపు తొంగి చూడడంలేదు. ఎన్నో ఏండ్లుగా ఈ సమస్యను పరిష్కరించడంలో అటు నాయకులు, ఇటూ అధికారులు చూసి చుడనట్లుగా వ్యహరిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదలు జరగముందే రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వేసి వాహనదారులుకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.

మున్నూరుకాపులు అన్ని రంగాల్లో రాణించాలి

చేర్యాలలో మున్నూరుకాపు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్

చేర్యాల, జనవరి 1 : రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం జనాభా కలిగి ఉన్న మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎంపీపీ, మున్నూరుకాపు సంఘం మండలాధ్యక్షుడు మేడిశెట్టి శ్రీధర్ కోరారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలో బుధవారం మేడిశెట్టి శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెలుగల రాజు, ప్రధాన కార్యదర్శి వెలుగల దుర్గయ్య, సహాయ కార్యదర్శి దాసరి నర్సింహులు, కోశాధికారి దాసరి సమయ్య, యువజన సంఘం అధ్యక్షుడు నర్ర మహేశ్, ఉపాధ్యక్షుడు కొట్టె కర్ణాకర్, నాయకులు పాల లక్ష్మీనారాయణ, బండ్ల రాములు, చంద్రం, ఆకుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అద్దెభవనంలోకొనసాగుతున్న సబ్‌రిజిస్ట్రార్‌కార్యాలయం

అద్దెభవనంలో సబ్‌పోస్టుమాస్టర్ కార్యాలయం

నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయ భవనం

ఖాళీగా దర్శనమిస్తున్న పాత మున్సిపల్ భవనం

సర్కారు సార్లు దృష్టిసారించండి..

- సర్కారు భవనాలు వద్దు.. అద్దె భవనాలు ముద్దు
- అద్దె భవనాలకు నెలనెలా వేలాదిరూపాయలు చెల్లింపు

హుస్నాబాద్‌టౌన్, జనవరి 1 : ఒకవైపు సర్కారు ఆదాయాన్ని పెంపొందించేకు పలు రకాల పొదుపు చర్యలు పాటిస్తున్న తరుణంలో హుస్నాబాద్‌లో మాత్రం సర్కారు ఆదాయాన్ని ప్రైవేట్‌కు ధారపోస్తున్నారు. అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలను కొనసాగించే పేరిట వేలాది రూపాయలను నెలానెలా చెల్లిస్తున్న తీరు ఇది. హుస్నాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వశాఖలకు చెందిన కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగిస్తూ ప్రభుత్వ భవనాలను విస్మరిస్తున్నారు. ఇందులో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, పోస్టాఫీస్, ఇరిగేషన్, ఎక్సైజ్ కార్యాలయంతో పాటు పలు కార్యాలయాలు ఏండ్ల తరబడి అద్దె భవనాల్లోనే కొనసాగిస్తున్నారు.

ప్రతినెలా అద్దెల కోసం వేలాదిరూపాయల చెల్లింపు

డబ్బును పొదుపుచేయాల్సిన ప్రభుత్వ శాఖలు ఆ డబ్బును వృథాగా ఖర్చు చేయడం ఏమిటనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతినెలా సర్కారు సొమ్ము ప్రైవేట్ భవనాల్లో కొనసాగిస్తున్న ప్రభుత్వ కార్యాలయాల కోసం వెచ్చించడం విశేషం. ప్రజలతో సంబంధాలు ఎక్కువగా ఉండే కార్యాలయాలు సైతం అద్దె భవనాల్లో కొనసాగించడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పట్టణంలో అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి దాదాపు ఏడువేల రూపాయలు, సబ్‌పోస్టు మాస్టర్ కార్యాలయానికి దాదాపు ఐదువేల రూపాయలు, కరీంనగర్ రోడ్‌లోని సాగునీటి పారుదల శాఖకార్యాలయానికి దాదాపు ఇరువై నాలుగువేల రూపాయలు, ఎక్సైజ్‌శాఖ కార్యాలయానికి దాదాపు పదివేల రూపాయల వరకు ప్రతినెలా ప్రభుత్వం అద్దెరూపంలో చెల్లిస్తున్నది.

ఖాళీగాఉన్న సర్కారు భవనాలు ఇవే..

హుస్నాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ పక్కా భవనాలు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. ఆయా కార్యాలయాలు నూతనంగా నిర్మించిన భవనాల్లోకి మారడంతో ప్రస్తుతం ఖాళీగా మారాయి. ముఖ్యంగా పాత మున్సిపల్ కార్యాలయం, గ్రంథాలయం, ఐబీ కార్యాలయాలు చాలా రోజులుగా ఖాళీగానే ఉంటున్నాయి. ఆయా భవనాలకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించి సేవలందించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నెలనెలా వేలాది రూపాయల అద్దెలు చెల్లిస్తూ ప్రైవేట్ భవనాల్లో కార్యాలయాలను కొనసాగిస్తూ ప్రభుత్వ భవనాలను విస్మరిస్తున్నారు. ఇప్పటికే సర్కారు ఆదాయాన్ని కాపాడేందుకుగాను ప్రైవేట్‌భవనాల్లో కొనసాగిస్తున్న కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

12 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

చేర్యాల, జనవరి 1 : డిసెంబర్ 31వ వేడుకల సందర్భంగా పట్టణంలోని పలు ప్రదేశాల్లో సీఐ శ్రీను ఆధ్వర్యంలో ఎస్సై నరేశ్ బందోబస్తు నిర్వహించారు. పలువురు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న క్రమంలో పోలీసులు నిర్వహించిన పరీక్షల్లో 12 మంది తాగి డ్రైవ్ చేస్తున్నట్లు తెలడంతో వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కేవలం 31 డిసెంబర్ కాకుండా నిత్యం డ్రంక్ డ్రైవ్ పరీక్షలు చేర్యాల ప్రాంతంలో నిర్వహిస్తున్నామని, మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లో డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

చేర్యాల, జనవరి 1 : ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశాల కోసం ఫిబ్రవరి 23న ఉమ్మడి ప్రవేశ పరీక్ష జరగనున్నదని గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారి లింగాల పుల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతిలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. విద్యార్థులు రూ.వంద రుసుము చెల్లించి ఒరిజినల్ బోనాఫైడ్, కులం, ఆదాయం, నివాసం, ఆధార్, ఫోటోలతో మీ సేవా కేంద్రాన్ని సంప్రదించి ఫిబ్రవరి ఒకటిలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6,7,8,9 తరగతులలో మిగిలిన సీట్లలో అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు సైతం అదే తేదీన ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

దుబ్బాకలో భవన నిర్మాణ కూలీ ఆత్మహత్య

దుబ్బాక, జనవరి1 : ఓ భవన నిర్మాణ కూలీ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాకలో నెలకొంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను బుధవారం పోలీసులు వెల్లడించారు. దుబ్బాక పట్టణానికి చెందిన చింతల రామచంద్రం (60) భవన నిర్మాణ కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంత కాలంగా అతను మద్యానికి బానిసగా మారాడు. ఈ క్రమంలో రెండు రోజుల కిందట (సోమవారం రాత్రి) రామచంద్రానికి జీవితంపై విరక్తి చెందడంతో, మద్యంలో పురుగుల మందు కలుపుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి వచ్చిన రామచంద్రం పురుగుల మందు తాగిన విషయాన్ని భార్యకు చెప్పాడు. వెంటనే ఆమె ఇరుగుపొరుగు వారి సాయంతో రామచంద్రాన్ని 108 అంబులెన్సులో సిద్దిపేట దావఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి సికింద్రాబాద్ గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై గంగారాజు తెలిపారు.

గంజాయికి దూరంగా ఉండాలి

తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ ఉపేందర్, పోలీస్ సిబ్బంది

సిద్దిపేట టౌన్,జనవరి1 : యువత , గంజాయి మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని పాడుచేసుకోవద్దని సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ సూచించారు. సర్కిల్ పరిధిలోని గుండ్ల చెరువు, కేసీఆర్ నగర్లలో బుధవారం సాయంత్రం నార్కటిక్స్ డ్రగ్స్ తో తనిఖీలను నిర్వహించారు. గంజాయి, మత్తు పదార్థాలు కలిపిన చాకెట్లను ఎవరైనా కలిగి ఉన్న, విక్రయించినా చట్టప్రకారం కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు ఎస్సై రాజేశం, హెడ్ కానిస్టేబుల్ సంజావరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

కొండపాక (కుకునూర్‌పల్లి) జనవరి 1 : బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందగా, మరో యువకుడికి తీవ్రగాయాలైన ఘటన కుకునూర్‌పల్లి మండలం వెలికట్టలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెలికట్ట గ్రామానికి చెందిన భానుచందర్ (22) సోదరుడు భానుప్రకాశ్‌తో కలిసి బైక్‌పై విశ్వనాథపల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా వెలికట్ట గ్రామశివారుకు చేరుకోగానే వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. భానుచందర్ తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. సోదరుడు భానుప్రకాశ్‌కు తీవ్రగాయాలై సిద్దిపేట ప్రభుత్వ దవాఖానలో చికిత్సపొందుతున్నాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం అమ్మకాల్లో నయా రికార్డు

సిద్దిపేట టౌన్, జనవరి 1 : మద్యం అమ్మకాల్లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ నయా రికార్డ్‌ను నమోదు చేసింది. 2023 డిసెంబర్ చివరి ఐదు రోజుల్లో రూ. 32.91 కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే 2024 డిసెంబర్ చివరి 5 రోజుల్లో రూ. 40 .53 కోట్లు భారీ ఆదాయాన్ని గడించి కొత్త రికార్డ్‌ను సృష్టించింది. సరాసరి రూ. 7 కోట్ల 60 లక్షల వృద్ధిరేట్‌ను సాధించిందని ఎక్సైజ్ శాఖ బుధవారం పేర్కొన్నది.